కోఫ్యూచర్స్ అనేది సమకాలీన ప్రపంచ భవిష్యద్వాదాలు (Futurisms), వైజ్ఞానిక కల్పనలు (Science fiction) మరియు భవిష్యత్తు ఆలోచనల పైన పనిచేస్తున్న ఒక అంతర్జాతీయ పరిశోధనా బృందం. ప్రస్తుత కాలంలో మనకు ఎదురవుతున్న గ్రహ సంబంధిత సవాళ్ళు ఏవైతే వున్నాయో, అవి: వాతావరణ మార్పులు కావచ్చు, సాంకేతిక మార్పులు కావచ్చు, మరియు జనాభా సంబంధిత మార్పులు మొదలైన వాటిని ప్రస్తావించడానికి మేము వైజ్ఞానిక కల్పన (Science fiction), ఊహాజనిత ఆలోచన (Speculative thinking), మరియు భవిష్యత్తు అక్షరాస్యతని (Futures literacy) ఉపయోగిస్తాము.

అది మానవజాతి భవిష్యత్తు కావచ్చు, ఇతర జాతుల భవిష్యత్తు కావచ్చు, సాంకేతికత లేదా ఈ భూగ్రహం యొక్క భవిష్యత్తు కావచ్చు, ఈ భవిష్యత్తుని చక్కగా అర్థం చేసుకొనేందుకు వీలుగా అసలు భవిష్యత్తు గురించి ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఏ విధంగా ఆలోచిస్తున్నారో వాటితో కలిసి మనం నిమగ్నమవ్వాలనే అంశాన్ని కోఫ్యూచర్స్ విశ్వసిస్తోంది. గ్రహసంబంధిత మార్పులని ప్రస్తావించడంలో స్థానిక కాల్పనికులకి (Local imaginaries) మరియు ప్రపంచ కాల్పనికులకి (Global imaginaries) మధ్య సంబంధాలను ప్రోత్సహించడమే మాయొక్క లక్ష్యం. స్థిరత్వానికి సంబంధించిన సమస్యలను గురించి ప్రస్తావించడం వైపు మేము ఒక అద్వితీయమైన ఊహాజనిత దృష్టికోణాన్ని ఉపయోగిస్తాము. ముఖ్యంగా అట్టడుగు లేదా అట్టడుగు వర్గాల దృష్టికోణం నుండి, నవీకరణకి ప్రత్యామ్నాయ కల్పనలని, భవిష్యత్తు యొక్క సాంప్రదాయకం కాని కల్పనలని, మరియు పర్యావరణ న్యాయానికి సంబంధించిన ప్రశ్నల యొక్క ప్రత్యామ్నాయ కల్పనలని మేము అన్వేషిస్తాము.

ప్రపంచ వ్యాప్తంగా వివిధ వర్గాలు, పరిశోధనా బృందాలు మరియు యంత్రాంగాల మధ్యన కార్యకలాపాలని నిర్వహిస్తూ కోఫ్యూచర్స్ ఓస్లో నగరంలో కేంద్రీకృతమైంది. సైద్ధాంతిక పరిశోధన, సాంకేతిక పరిశోధన, విధానాల పరిశోధన, మరియు కళాత్మక పరిశోధనలతో సహా వివిధ రకాల పరిశోధనల్లో ఇది పాలు పంచుకుంటోంది. కల్పనా గాథలు (Fiction), సినిమాలు మరియు వీడియో గేమ్స్ మొదలైన ట్రాన్స్మీడియల్ కళాత్మక రూపకల్పనలని కూడా ఇది నిర్మాణం చేస్తుంది లేదా వాటిని ప్రోత్సహిస్తుంది.

**కోఫ్యూచర్స్ యొక్క ప్రధాన ప్రాజెక్టులు:**

**1. *కోఫ్యూచర్స్:  పాత్‌వేస్ టు పాజిబుల్ ప్రెజంట్స్.*** ఐరోపా యూనియన్ యొక్క హారిజన్ 2020 రిసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ కార్యక్రమం ద్వారా మంజూరు క్రింద పనిచేసే ఐరోపా పరిశోధనా మండలి నుండి ఈ ప్రాజెక్టు నిధులను స్వీకరించింది.

2. ***వైజ్ఞానిక కాల్పనికత (Science Fictionality).*** ఎఫ్.ఆర్.ఐ.పి.ఆర్.ఓ-వై.ఆర్.టి. క్రింద పనిచేసే నార్వీజన్ పరిశోధనా మండలి నుండి ఈ ప్రాజెక్టు నిధులను సేకరించింది.

ఓస్లో విశ్వవిద్యాలయంలోని కల్చర్ స్టడీస్ అండ్ ఓరియెంటల్ లాంగ్వేజస్ విభాగం ఈ ప్రాజెక్టులకి ఆతిథ్యమిస్తోంది.

బోధిసత్వ చట్టోపాధ్యాయ గారు కోఫ్యూచర్స్ యొక్క ప్రధాన పరిశోధకుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన గారు వైజ్ఞానిక కల్పన విభాగంలో పరిశోధకునిగా, అనువాదకునిగా, మరియు సంపాదకునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా వైజ్ఞానిక కల్పనకి సంబంధించిన ఆరు పుస్తకాలకు కూడా ఆయన గారు రచయిత లేదా సంపాదకుడు. అంతేకాకుండా, స్టడీస్ ఇన్ గ్లోబల్ జోన్రా ఫిక్షన్ (రోట్లిడ్జ్) పుస్తకాల శ్రేణి యొక్క సహ-వ్యవస్థాపకుడు మరియు సహ-సంపాదకుడు. ఆయన గారు ఓస్లో విశ్వవిద్యాలయంలోని ప్రపంచ సాంస్కృతిక అధ్యయనాల విభాగంలో సహాయక ఆచార్యులుగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**సంప్రదించండి**

👤 Bodhisattva Chattopadhyay
📫 Department of Culture Studies, University of Oslo, Postboks 1010 Blindern, 0315 Oslo, Norway
✉️ bodhi@bodhisattvac.com
🌐 http://cofutures.org